## నిరుపేద కుటుంబానికి అండగా బీఆర్ఎస్ పార్టీ




తొలి సమయం కొత్తగూడ 03 ఏప్రిల్ 2026

భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ సహాయం అందించారు. మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం దుర్గారం గ్రామానికి చెందిన చిడం రమేష్ ఆదిలక్ష్మి దంపతుల కుమార్తె చిడం హాసిని ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందింది.ఈ విషాద ఘటనపై స్పందించిన బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి ఆదేశాల మేరకు, ఆ కుటుంబానికి దశదిన కర్మల నిర్వహణకు అవసరమైన సామగ్రి అందించారు. ఇందులో భాగంగా 50 కిలోల బియ్యం, గ్లాసులు, ప్లేట్లు అందజేసి కుటుంబానికి అండగా నిలిచారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చాగంటి స్వరూప్ అశోక్, జల్లి మురళి, నరెడ్ల విజయ్, అర్వపల్లి మహేష్, కున్సోత్ యాకూబ్, పత్తిపాక వెంకన్న చారి (మాజీ వార్డ్ సభ్యుడు), వన ప్రేమి పుల్సం సాంబయ్య, బోడ దేవ్ సింగ్, గండేల కర్ణాకర్ పాల్గొన్నారు.

## ప్రీప్రైమరీ పాఠశాలల కోసం టెండర్ల ఆహ్వానం

తొలి సమయం కొత్తగూడ 03 ఏప్రిల్ 2026

జిల్లా పరిధిలోని 22 ప్రీప్రైమరీ పాఠశాలలకు 202526 విద్యా సంవత్సరానికి అవసరమైన బాల పెయింటింగ్ మరియు స్టేషనరీ, యూనిఫారం, షూ, బ్యాగ్, బెల్ట్ సరఫరా కోసం ఆసక్తి గల దుకాణాదారులు/అభ్యర్థుల నుండి టెండర్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం ప్రకటించింది.టెండర్ దరఖాస్తులను 06.04.2026 నుండి 09.04.2026 సాయంత్రం 4.00 గంటల వరకు అవసరమైన పత్రాలు, దరఖాస్తు రుసుము మరియు ఈఎండీ డిమాండ్ డ్రాఫ్ట్‌లతో కలిసి జిల్లా విద్యాశాఖాధికారి, మహబూబాబాద్ గారి పేరుమీద స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా - నెహ్రూ చౌక్ బ్రాంచ్ వద్ద తీసి సమర్పించవలసి ఉంటుంది.టెండర్ వివరాలు వస్తువుల పేరు ఈఎండీ (10%) దరఖాస్తు రుసుము ఎవరి పేరిట బాల పెయింటింగ్‌రూ.1,10,000 రూ.5,000 డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషనల్డ్ ఆఫీసర్ మహబూబాబాద్ 22 ప్రీప్రైమరీ పాఠశాలలుస్టేషనరీ, యూనిఫారం, షూ, బ్యాగ్, బెల్ట్‌రూ.44,000 రూ.3,000 డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ మహబూబాబాద్ 22 ప్రీప్రైమరీ పాఠశాలలుపూర్తి చేసిన దరఖాస్తులను నిర్ణీత గడువులో జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో అందజేయాలి.టెండర్లను 10.04.2026 నాడు హాజరైన టెండర్ దారుల సమక్షంలో ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసు కాంప్లెక్ () మహబూబాబాద్ వద్ద తెరిచి నిర్ణయం తీసుకోబడుతుంది.డిడిలు కట్టిన అభ్యర్థులు మాత్రమే టెండర్ ప్రక్రియలో పాల్గొనగలరు. ఇతర వివరాలకు జిల్లా విద్యాశాఖాధికారి, మహబూబాబాద్ కార్యాలయాన్ని సంప్రదించవచ్చు.అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) & డిపిసి చైర్మన్‌కు టెండర్ తేదీలను పొడిగించడం, రద్దు చేయడం తదితర పూర్తి అధికారాలు ఉన్నట్లు తెలియజేశారు.సం/- లెనిన్ వత్సల్ టోప్పోఅదనపు కలెక్టర్ (లోకల్ బాడీ), మహబూబాబాద్

## ప్రభుత్వ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ






తొలి సమయం కొత్తగూడ 03 ఏప్రిల్ 2026

ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయా అనే అంశాన్ని స్వయంగా పరిశీలించేందుకు జిల్లా కలెక్టర్ డా. సత్య శారద శుక్రవారం నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలు, అవసరమైన ఔషధాల లభ్యత, వార్డుల శుభ్రత, రోగులకు కల్పిస్తున్న సౌకర్యాలు తదితర అంశాలను కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు. చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి, వారికి అందుతున్న వైద్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు.ఆసుపత్రి ప్రాంగణంలో శుభ్రతను కచ్చితంగా పాటించాలని, రోగులకు సమయానికి మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, సిబ్బంది తమ విధులను బాధ్యతగా, సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఆర్డీవో ఉమారాణి, ఆసుపత్రి పర్యవేక్షకులు కిషన్ నాయక్, వైద్యులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## దొడ్డి కొమరయ్య త్యాగం తెలంగాణ సాధనకు పునాది



### - దొడ్డి కొమరయ్య 99 వ జయంతి

### కార్యక్రమంలో పాల్గొన్న మల్లి బాబు యాదవ్

తొలిసమయం,పండితాపురంఏప్రిల్, 03

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో అసువులుబాసిన తొలి అమరవీరుడు దొడ్డి కొమరయ్య చేసిన త్యాగం. ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, ప్రతి ఒక్కరూ వారి జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు, మేకల మల్లిబాబు యాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు దొడ్డి కొమరయ్య 99 వ జయంతి సందర్భంగా పండితాపురం గ్రామంలో చిత్రపటానికి మల్లి బాబు యాదవ్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య జనగామ జిల్లా కడవెండి గ్రామంలో 1927 ఏప్రిల్ 3న సాధారణ గొర్రెల పెంపకం దారుల కుటుంబంలో జన్మించి నిజాం జాగిర్దారుల బలవంతమైన వెట్టి చాకిరి నిర్మూలన కొరకు తెలంగాణ సాధన కోసం, జరిగిన సాయుధ రైతాంగ పోరాటంలో కేవలం 19 ఏళ్లకే చిన్న వయసులోనే ప్రాణాలను పణంగా పెట్టి తొలి అమరవీరుడయ్యాడని, నాడు ఆయన చూపిన త్యాగం మనందరకు స్ఫూర్తి అని, అందుకే మనం తెలంగాణ స్వేచ్ఛ వాయువులు పీల్చగలుగుతున్నామని, దొడ్డి కొమరయ్య ఆశయ సాధనకు మేమంతా కట్టుబడి ఉన్నామని, వారి ఉద్యమ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మేకల మల్లికార్జునరావు, జి. రవి చింతల పెద్ద వెంకయ్య, అల్లిక బక్కయ్య, శీలం పుల్లయ్య, పాటిబండ్ల ప్రసాదు, మల్లికార్జున్ నరేష్ నాగరాజు మరియు తదితరులు పాల్గొన్నారు

## ఏ.ఐ.యు.కే. ఎస్. జాతీయ మహాసభల సన్నాహక సమావేశం




తొలి సమయం,ఇల్లందు;ఏప్రిల్,03

ఇల్లందు పట్టణంలోని చంద్ర కృష్ణమూర్తి భవనంలో శుక్రవారం ఏ.ఐ.యు.కే .ఎస్ జాతీయ మహాసభల సందర్భంగా సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పోటు రంగారావు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా యుద్ధ వాతావరణం నెలకొని ప్రజలపై ఆర్థిక భారం పెరిగిందని, దేశంలో ధరలు అధికంగా పెరుగుతున్న నేపథ్యంలో రైతు పోరాటాలు మరింత అవసరమని తెలిపారు.ఈ సందర్భంగా అఖిల భారత ఐక్య రైతు సంఘం జాతీయ కన్వీనర్ కెచ్చల రంగారెడ్డి మాట్లాడుతూ మే 11, 12, 13 తేదీల్లో ఇల్లందు పట్టణంలో జాతీయ మహాసభలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. దేశవ్యాప్తంగా 16 రాష్ట్రాల నుంచి సుమారు 300 మంది ప్రతినిధులు పాల్గొననున్నారని, మొదటి రోజు వేలాదిమంది ప్రజలతో భారీ ప్రదర్శన మరియు బహిరంగ సభ నిర్వహిస్తామని తెలిపారు.ప్రస్తుతం దేశంలో నెలకొన్న ప్రత్యేక రాజకీయ, ఆర్థిక పరిస్థితుల్లో ఈ మహాసభలకు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని, ఇందులో ఆర్థిక, రాజకీయ, సామాజిక అంశాలతో పాటు సంఘం కార్యకలాపాలు, ఉద్యమాలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించి నిర్ణయాలు తీసుకుంటామని పేర్కొన్నారు.ఈ సభలో మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, ఏఐయుకేఎస్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి బి. రాము, చిన్న చంద్రన్న, చంద్ర అరుణ తదితరులు పాల్గొని సందేశాలు అందించారు.సభ అనంతరం ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటు చేశారు. గుమ్మడి నరసయ్యను గౌరవ అధ్యక్షుడిగా, సీనియర్ జర్నలిస్ట్ తుమ్మలపల్లి ప్రసాద్‌ను అధ్యక్షుడిగా, చిన్న చంద్రన్నను ఉపాధ్యక్షుడిగా, కెచ్చల రంగారెడ్డిని ప్రధాన కార్యదర్శిగా, బి. రామును సహాయ కార్యదర్శిగా ఎంపిక చేశారు. అలాగే ప్రజాసంఘాల నాయకులు, విద్యావేత్తలు, విప్లవాభిమానులు సభ్యులుగా నియమితులయ్యారు. కార్యక్రమంలో సిపిఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి బిక్షమయ్య, జిల్లా సహాయ కార్యదర్శి నాయిని రాజు, ఇల్లందు డివిజన్ కార్యదర్శి ఈసం శంకర్, అమర్లపూడి రాము, జాటోత్ కృష్ణ, యాకూబ్ షావలీ, ఆర్. బోసు, పూణెం కుమార్, ఆవుల కిరణ్, యదళ్లపల్లి సావిత్రి, పీడీఎస్యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ, బుర్ర రాఘవులు, కొమరం శాంతయ్య, శ్రీరాం కోటయ్య, మల్లెల వెంకటేశ్వర్లు, గాంధీ, బండారి సత్యం తదితరులు పాల్గొన్నారు.